జ్ఞాననేత్రం



గీస్తున్న చిత్రానికి తుదిమెరుగులు దిద్ది, తటస్థంగా చిత్రాన్ని చూడసాగాడు రవి. చూస్తున్న కొద్దీ ఏవేవో భావాలు చంద్రుణ్ణి చూసిన సముద్రం లా ఎగసిపడసాగాయి. అనిర్వచనీయమైన ఒకవ్యథ అతనిపై మత్తు జల్లింది. దానికితోడు చిత్రంలో వ్యక్తి చిందిస్తున్న చిరునవ్వు లాలిస్తూ, ప్రేమగా, నూటిగా, చల్లగా హృదయాన్ని తాకుతూంది!

చిత్రాన్ని ఆప్యాయంగా చూస్తూ, తన్మయుడైన రవి, "గాయత్రీ!" అన్నాడు మత్తుగా.

"ఊఁ!"

"భగవంతుడు నీలో ఎంత అందాన్ని దాచాడు! ముఖ్యంగా ఆ కన్నుల్లో ఏ చిత్రకారుడూ చిత్రించలేని, ఏ శిల్పి మలచలేని ఆ చిలిపితనమూ, హృదయాన్ని మైమరిపించే ఆ సౌందర్య భావాలు అలా తొంగిచూస్తూ ఎదటి వ్యక్తిని కవ్విస్తాయి. . . అబ్బా! నిన్ను చూస్తుంటే. . ."

"చూస్తుంటే. . .?"

మైకంలోనుండి, స్వపరిసరాలను గుర్తించే స్థితికి అకస్మాత్తుగా చేరుకున్న రవి వెనుతిరిగాడు.

"నువ్వా! ఎంతసేపయింది వచ్చి?" తన మాటలు తలుచుకుని సిగ్గుతో కుంచించుకుపోతూ అన్నాడు.

"వచ్చి చాలసేపే అయింది గాని మధ్యలో ఆపేశావేం? నన్ను చూస్తే ముద్దెట్టుకోవాలని ఉందా? అబ్బ! మీ మగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదయ్యా బాబూ!. . . సరేగాని ఎంత బాగా వేశావూ! నిజంగా నే నింత అందంగా ఉంటానా?" కనురెప్పలు రెపరెపలాడిస్తూ అడుగుతుంటే తనను తను నిగ్రహించుకోవడం ఎంత కష్టమో గ్రహించుకుని చిత్రంవైపు తిరిగాడు.

"అబ్బ! సమాధానం చెప్పవే?"

"మరి ఇందాకా ఎగతాళి చేశావుగదా! ఆడదాని బుద్ధిలే ఎంతైనా. . ."

"ఆహా! మాటకారివని ఒప్పుకుంటున్నాం గాని, నాకు సమాధానం కావాలి. . ."

"చందమామ అందంగా లేదని ఎవరైనా అనగలరా? నీ అందం నా హృదయాన్ని కదిలించినంతగా మరేదీ కదిలించలేదు. . ."

'మగవాళ్లంతా ఇంతేలెద్దూ! బాపకూడా అచ్చం ఇలానే అంటాడు. . .'

ఆమె మనసు మూగ సంభాషణలు చేస్తూంది.

"నా కనులకి నువ్వు అతిలోక సుందరివి! ఆఁ. . . ఆఁ. . . అలా సంతోషాన్ని దాచుకుంటావేం? నువ్వెంత సంతోషిస్తున్నావో వెలుగుతున్న నీ ముఖం చెబుతూందిలే!"

"నీ డిటెక్షన్‌కి సంతోషించాం గాని. . . ఆ చిత్రం సాయంత్రం ప్రెజంట్ చేయకపోయావో నీ సంగతి తేల్చేస్తా! తెలిసిందా? జాగ్రత్త! వస్తా. టాటా. . ."

గాయత్రి వెళ్లిపోయింది. కాని చిత్రంలో గాయత్రి ఇంకా నవ్వుతూనే ఉంది!

'గాయత్రీ!' సంతృప్తిగా అనుకున్నాడు రవి.

గాయత్రి! తన ప్రేమదేవత! కొంటెతనానికి చెల్లెలు. . . అన్తఃపాసిన్ తనను ఆటలు పట్టించి నవ్వడమే తెలుసు. తనామెను ప్రేమిస్తున్నట్టు గ్రహించినా గ్రహించనట్టు ఏటంచే ఆల్లరిపిల్ల! తనను విడిచి ఒక్క క్షణంకూడా ఉండలేదు. తను అదృష్టవంతుడు. ఏ రోజు కా రోజు తన ప్రేమను వ్యక్తం చేదామనుకుంటాడు! కాని ఏదో అజ్ఞాతశక్తి అతని నోరు నొక్కెయ్యడమో, లేక గాయత్రి అల్లరిగా ఆ సంగతి తప్పించెయ్యడమో జరుగుతూంది. ఇక తను ఓపిక పట్టలేదు. నేడో, రేపో చెప్పకపోడు. గాయత్రి తుంది కాకపోదు. ఏమంటాపిన్నట్టు గాయత్రి చిత్రంవైపు చూశాడు. విచిత్రంగా నవ్వుతూంది గాయత్రి!

తృప్తినిండిన హృదయం గతంవైపు పరుగు తీసింది.

* * *

ఏమైనా సరే చెప్పెయ్యాలి!

రిహార్సల్స్ అయ్యాయి. గాయత్రి దగ్గిరికి బయల్దేరాడు రవి.

లాన్‌లో కూర్చుని ఏదో పుస్తకం చదువుతూంది గాయత్రి దీక్షగా! పుస్తకం ఒక్క ఉదుటున లాగేశాడు.

"అబ్బ! ఉలిక్కిపడ్డాననుకో! అయినా అంత ఇదేమిటి నీకు? మర్యాదగా ఇచ్చెయ్!"

"ఇవ్వనుగాక, ఇవ్వను. ఏం చేస్తావు. . .?"

"ఏంచేస్తానా?" మీది మీదికి వచ్చింది.

వెనుదిరిగి తోటవైపు పరిగెత్తాడు రవి. వెనుకనే గాయత్రి పరుగున వచ్చింది. చెట్లచుట్టూ తిరిగి పట్టుకోబోయి రిద్దరూ. అందకుండా రవి పరిగెత్తి, ఆయాసపడుతూ ఆగి పచ్చికలో కూలబడ్డాడు. అతని దగ్గిరగా పరిగెత్తుకుంటూ వచ్చి, ఆగి కూర్చోబోయి, ఆ ఊపులో రవి ఒడిలో పడిపోయింది గాయత్రి!

రవి రెండు చేతులూ ఆమెను పాదివి పట్టుకున్నాయి. మరుక్షణంలో నెమ్మదిగా చేతులు ఆమెను చుట్టేశాయి.

ఆ చల్లని వాతావరణంలో, గాయత్రినుండి వచ్చే సుమధుర పరిమళాల మాధుర్యంలో, సమస్తాన్ని ఉత్తేజపరిచే ఆమె స్పర్శతో అతనిలో ఏదో మార్పు రాసాగింది.

"గాయత్రీ!" అన్నాడు. ఆ కంఠం తనకే వింతగా ఉంది.

శరీరమంతా ఏదో తీయని బాధతో కాలిపోతూంది!

"ఇదిగో, అబ్బాయ్! నువు పాడైపోతున్నావ్!" చిరునవ్వు నవ్వుతూ మృదువుగా విడిపించుకోబోయింది.

రవి పట్టు విడువలేదు. ఏదో చెప్పడానికి అతని పెదవులు కదిలాయి.

"నాన్నగారు వస్తున్నారు!"

ఉలిక్కిపడి వదిలేశాడు. చుట్టూ చూసి వెర్రి ముఖం వేసిన రవిని చూసి విరగబడి నవ్వింది గాయత్రి.

వైకం వదిలింది. విచక్షణ తిరిగి హృదయంలో ప్రవేశించింది. అమాయకరంగా నవ్వుతున్న గాయత్రిని చూసి అతని హృదయం సిగ్గుతో కుంచించుకుపోయింది! ఎంత అసభ్యంగా ప్రవర్తించాడు తను? తనలో నిగ్రహం ఏమయింది? గాయత్రి ఎంత ఉన్నత సంస్కారాలు!. . . ఎంత సంస్కారిణి! ఎంత మృదువుగా క్షమించింది!

ఒకవేళ తను ప్రేమించడం లేదేమో? . . . తనంటే ఇష్టం లేదేమో?

ఒక్కసారి అతని హృదయం భారంగా మూలిగింది.

"కోపం వచ్చింది కాబోలు రాజావారికి! అయినా అంత లొందరైతే ఎలా, బాబూ! లేవండి, సార్!" అంటూ చేయి అందించింది గాయత్రి!

'పిచ్చివాడా! ఈ మాట విన్నాకన్నా తెలియటంలా? నువ్వంటే ఎంత ప్రేమో!' అనిపించేంగా హృదయం పలికింది.

లేటుక పడ్డ మనస్సులో, ప్రసన్న వదనంతో లేచాడు రవి.

ట్రోసలో జడ్జిగారు ఎదురయ్యారు.

"గుడీవనింగ్, సర్!"

"గుడీవనింగ్, రవీ! ఏమిటి సంగతులు? ఏమమ్మా ఈ దినం ప్రోగ్రాం ఏమీ లేదా ఏమిటి?"

"ఉంది, డాడీ! రవీంద్ర భారతిలో డాన్సు ప్రోగ్రాముంది కదూ! మేం వెళుతున్నాం, మీరూ రాకూడదూ?"

"లేదమ్మా! నాకు కొంత పని ఉంది. అయినా రవి తోడున్నాడు గదూ! వాట్, రవీ, ఏమంటావు?"

"ఎస్, యువరానర్!" అంది గాయత్రి నవ్వుతూ.

రవి మరుగ్గా చూశాడు గాయత్రివేపు.

జడ్జిగారు నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

"ఇదిగో! నన్నలా ఎగతాళి చేయడం మానవా?"

"ఉహూఁ!" ... అంది రెప్పలు రెపరెపలాడిస్తూ.

అలా చేస్తే రవికెలాగో అయిపోతుంది.

నళిని జయంతి

మనిషిని స్వర్గాలకు చేరువగా తీసుకు వెళ్లేది వయస్సు. స్వర్గాలను దూరం చేసేదీ వయస్సే. ఒక తరుణంలో వయసు తెచ్చిన యౌవనం మనిషిని దానినగా చేసుకుంటుంది. మరొక తరుణంలో నరకంలోకి నడిపించి సర్వనాశం చేస్తుంది. ఏ వయసులోగానీ, మనిషి మనసును తన అధీనంలోకి తీసుకో గలిగితే ... జ్ఞాని అయినట్లే ...

'మావయ్యా?', మనసు కవ్విస్తుంటే, ఎదురునా నవ్వుతున్న ఆమెను ఏదో చెయ్యాలని పైకి లేచాయి చేతులు. ఇంతలో ఏదో మేలుకుం దతనిలో . . . చేతుల్ని మందలించింది.అంతే.మరి ముందుకి సాగలేదవ! గాయత్రీవాళ్లు పరిచయమైన కొత్తలో జడ్జిగారు మాట్లాడుతూ, "వాట్, రవీ?" అన్నప్పుడు, అలవాటు కొద్దీ, "యస్, యువరానర్!" అనేవాడు తను.

జడ్జిగారు నవ్వి, "కోర్టులో సరేనోయ్! నేను జడ్జిని, నువు లాయర్‌వీనూ! ఇక్కడకూడా ఎందుకోయ్ అవీ" అనేవారు. "అలవాటైపోయింది సార్" అని తను చిన్నబోతూంటే విరగబడి నవ్వేది గాయత్రి. ఇప్పటికీ అదే అనవాయితీ!

"అదుగో! అప్పుడే అబ్బాయిగారి ముఖం చిన్నబోయింది! ఇక అనను. సరేనా? పదపద, టైమయింది." కారు డోరు తీస్తూ అంది గాయత్రి!

"గాయత్రీ! నిన్నో విషయం అడగనా?"

"అడుగు, మహాప్రభావా! నువ్వడగని విషయమేదీ, నే చెప్పని రోజేదీ? అడుగు. . .!"

"నువ్వూ ... నువ్వు...ఎవర్నైనా ప్రేమించావా?"

"ఏం ప్రశ్నది? ప్రేమించని . . . ప్రేమ పొందని ప్రాణి ఎక్కడుందో నాకు చూపించు?"

"అదుగో! ఏ దడిగినా డొంక తిరుగుడు సమాధానాలు తప్ప..."

"ఓహో! అక్కడికేదో నువ్వు స్ట్రెయిట్ ఫార్వర్డ్ అయినట్టు, నే నేమో . . . డొంకతిరుగుడూనూ! అంతేగా నీ ఉద్దేశ్యం?" అంది కోపంగా.

"అదుగో, దేవిగారికి ఆగ్రహం వచ్చేసింది. క్షమించాలి! ఈ దీనుడిపై అనుగ్రహించాలి. . . ఆ కోపంలో ఆ కొనదేరిన ముక్కు ఎంత అందంగా మెరిసిపోతూందంటే. . ."

"ఇదిగో! నాకు కోపం వచ్చినప్పుడల్లా నా ముక్కుని పొగిడి, నన్ను బుట్టలో పడేసుకోవడం ఏం బాగా లేదబ్బాయ్! ఈసారికి వదిలేస్తున్నా. సరే, ప్రశ్న అడిగావుగదా! ప్రేమించాను . . ."

"ఎవర్ని?"... ఆత్రత ధ్వనించింది రవి కంఠంలో.

"నీ ముఖం! ఎవర్నేమిటీ?" చిన్నప్పుడు అమ్మని, అన్నయ్యనీ ... ఇప్పుడు లేరునా . . . అంటుకని ఇప్పుడు నాన్ననీ . . . తరవాత . . . తరవాత నిన్నూ . . . ఆ తరవాత . . ."

"చాలు, గాయత్రీ, చాలు . . . అవ్యుతంలాంటి మాటు చెప్పేవు. నే నెంత అదృష్టవంతుణ్ణి! ఈ లోకంలో జెంత మంచోణ్ణి! అబ్బా, నా కెంతో సంతోషంగా ఉంది . . ." ఉప్పొంగి ఉక్కిరి బిక్కిరి అవుతూ అన్నాడు. రవి గమనించని ఓ క్షణంలో గాయత్రి ముఖం పాలి

పోయింది. మరుక్షణం నవ్వేస్తూ:

"ఓస్ దీనికేనా? నువ్వు చాలా అల్పసంతోషివోయ్, రవీ! ఛీ! మగాడు అలా ఉండకూడదు. దేన్నైనా నిండు హృదయంతో భరించాలి! అలాగైతేనే నా కిష్టం! పరేగాని, వెళ్దామౌతూంది సినిమాకి! నేటి ప్రశ్నోత్తరాలు చాలిస్తావా లేదా?"

కిలకిలా నవ్వుతున్న గాయత్రిని చూస్తూ ఆప్యాయంగా అడిగాడు రవి:

"ప్రేమంటే నీ కున్న అభిప్రాయం?"

"అసలు ప్రేమని గురించి ఏ ఆడదీ బయటికి చెప్పుకోదోయ్. . . ఇక అభిప్రాయం అడిగావుగా... ప్రేమంటే నాకు అతి పవిత్ర భావముంది!"

* * *

"బాబూ! ఫైల్సు బల్లమీద పెట్టాను" అన్న వెంకన్న పిలుపుతో గతంనుండి బయటపడ్డాడు రవి.

"వస్తున్నా పద! నువ్వీ బ్రష్షులన్నీ జాగ్రత్తగా కడిగిపెట్టు. . ."

కేసు ఫైల్సు తిరగేస్తూ అనుకున్నాడు ... 'చాలా క్లిష్టమైన కేసు ...'

కొన్ని పుస్తకాలు రెఫర్ చేయవలసి వచ్చింది. పుస్తకాల షెల్ఫులో కావలిసింది లేదు. దానికోసం పాతపుస్తకాల పెట్టె వెతుకుతూ ఓ కాగితాల కట్టను ఆశ్చర్యపోతూ బయటికి తీశాడు.

ప్రతిమ వ్రాసిన ప్రేమలేఖలు. . . ప్రతిమ. . . ఎప్పటి ప్రతిమ. . . ఎనిమిదేళ్లు కావస్తూంది! అప్పట్లో ప్రతిమను పిచ్చిగా ప్రేమించాడు తను. ప్రతిమ లేని జీవితం వ్యర్థమనుకున్న రోజులు. ఎంత మూర్ఖత్వం! చిన్నతనంలో వ్రాసిన కథ పెద్ద రచయిత అయ్యాక చదివితే ఎటువంటి భావన కలుగుతుందో సరిగా అటువంటిదే కలిగింది రవికి. ఔను. ఆ రోజుల్లో అతి గుడ్డిగా తను ప్రతిమను ప్రేమించాడు. ప్రకృతి తనపై వయసు వలవేసి ఆడించిన ఆటకు ఫలితంగా ప్రేమించాడు. ఆనాటి తెలివితక్కువతనానికి, అజ్ఞానానికి జాలిగా నవ్వుకున్నాడు. గతం వద్దన్నా కనులముందు కదులుతూంది. దుమ్ము పట్టిన జ్ఞాపకాలు ఒక్కసారి ఒళ్లు దులుపుకుని లేచి నిలబడ్డాయి.

* * *

వయసన్నది మనిషికి ఎన్నో స్వర్గాలను దూరం చేస్తుంది. మరెన్నో స్వర్గ ద్వారాలను దగ్గిర చేస్తుంది. కాని, మొత్తంమీద వయసు తెచ్చే యౌవనం మనిషిని భానిసగా చేసుకుని కళ్లుంలేని గుడ్డిగుర్రంమీద స్వైర విహారం చేస్తుంది. నరకంలోకి నడుస్తుంది. . . సర్వనాశనానికి దారి తీస్తుంది.

ప్రేమ ప్రేమంటూ యువతరం వేలంవెర్రిగా గంగవెర్రులెత్తిపోతున్న సమయంలో తను పి. యు. సి. చదువుతున్నాడు. ఇంటి ప్రక్కవాటాలో ప్రతిమా వాళ్లు ఉండేవాళ్లు. తెలియని పాఠాలు ఇద్దరూ కలిసి చదివేవారు! స్నేహితుల ప్రేమ వ్యవహారాలు వింటున్న తనకీ ప్రేమించాలన్న బుద్ధి పుట్టింది. వయసు రాజేసిన అగ్ని! యౌవనం ఆజ్యం పోసింది. . . అందుబాటులో ప్రతిమ ఉంది. ప్రయత్నించాడు. ప్రేమలేఖ వ్రాశాడు. చదువుకుని ఊరుకుంది ప్రతిమ. ఓటమి అంగీకరించడానికి దురహంకారం అడ్డు వచ్చింది. మళ్లీ వ్రాశాడు. మళ్లీ వ్రాశాడు. చివరకు జవాబు అందుకున్నాడు. హృదయం విజయ గర్వంతో ఉప్పొంగిపోయింది. ఆ తరవాత నిర్విరామంగా ఇద్దరి మధ్యా ఉత్తరాలు పక్షుల్లా ఎగిరాయి. తను బి. ఎ. ఒకటో సంవత్సరంలో ఉండగా ప్రతిమావాళ్లు ట్రాన్స్ఫరయి కడప వెళ్లిపోయారు. తను విశాఖలోనే ఉండిపోయాడు. క్రమంగా వేడి చల్లారసాగింది. . . ప్రతిమ మరుపుతెరల అడుగున పడిపోయింది. వచ్చే ఉత్తరాలకు సమాధానాలు వ్రాయడంకూడా తగ్గింది! కొన్నాళ్లకు పూర్తిగా మరిచిపోయాడు.

వయసు వయస్సునే కోరుతుంది.

మనసు మనస్సునే కోరుతుంది. ప్రేమ ప్రేమనే ఆశిస్తుంది. . . ఇది తనీనాడు తెలుసుకున్న సత్యం! అందుకే ఈనాడు గాయత్రిని. . . ప్రతిమను మరిచినంత సులభంగా మరువలేడు.

జీవితమంటే ఏమిటో తెలుసుకున్న వ్యక్తిగా, చేసే పనుల కర్థం తెలిసిన జ్ఞానిగా తానీనాడు గాయత్రిని ప్రేమించాడు. ఆ నాటి అజ్ఞానానికి నిజంగా సిగ్గుతో హృదయం కుంచించుకుపోయింది.

ఆలోచనలను కట్టిపెట్టి ఒక్కో ఉత్తరం చదవసాగాడు. ఒకోదాని తరవాత అనుకోకుండా ఒకో నిట్టూర్పు అతని హృదయంలోనుండి రాసాగింది. ఎదటి వ్యక్తిని సంతోషపెట్టడానికి, ఆ వ్యక్తి ప్రేమను పొందడానికి తను వ్రాసిన అవకతవక వాక్యాలను, అర్థంలేని వాగ్దానాలను చదివి అతని హృదయం బాధతో కుమిలిపోసాగింది.

భగవాన్! ఏమీ తెలియని ఓ ఆడపిల్లని తనెంతగా మభ్యపెట్టాడు—అదీ అజ్ఞానాంధకారంలో పడి!. . .

ఆఖరి ఉత్తరం అతణ్ణి నిశ్చేష్టుణ్ణి చేసింది.

"నా ప్రియ, రవీ! మేమీ ఊరు వదిలి వెళ్లిపోతున్నామన్న వార్త నీకు శరాఘాతమని తెలుసు. నా హృదయం ప్రక్కలయింది. కాని ఏం చెయ్యను? విధి ఏం జేస్తుందో ఎవరికి తెలుసు? వాకు ఒకందుకు చాలా ఆనందంగా ఉంది. నీ అంత ఉన్నత వ్యక్తిత్వం గలిగిన వ్యక్తి, నా ఆరాధ్య దైవం, నా జీవితస్వామి నన్ను తన ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నాడు. నిజంగా నే నెంత అదృష్టవంతురాలిని!. . ."

'అబ్బ! ఆడవాళ్లెంత అమాయికులూ! మగవాడి నెందు కంతలా నమ్మేస్తారు? నమ్మిందిగాక వాడికి లేని సుగుణాలను ఎందుకు ఆపాదిస్తారు? ఆడవాళ్లు కొనితెచ్చుకునే సమస్యల కిది పగం కారణం. . .' విసుగ్గా అనుకున్నాడు రవి.

"మీ హృదయమంతా నే నాక్రమించి పరిపాలిస్తున్నానని వ్రాశారు. నా రాజ్య కెపుడూ నేను దానే కదా. . ."

'అయ్యో! నా హృదయంలో గాయత్రి తప్ప మరెవ్వరూ లేరు, ప్రతిమా! నేను గాయత్రిని పరిపూర్ణంగా ప్రేమిస్తున్నాను. గాయత్రికూడా నన్ను ప్రేమిస్తుంది. . .'

"ఎప్పుడూ నీతోనే, నీలోనే, నీ దగ్గిరే ఉండాలని ఉంటుంది. కానీనిచెయ్యగలను? అస్వతంత్రురాలిని! నువ్వు మాత్రం ఏం చెయ్యగలవు? ప్రస్తుతం మనిద్దరం ఇంకా రెక్కలురాని పక్షులమే గదా! రెక్కలు వచ్చేవరకూ వేచి ఉంటాను! ఏ స్త్రీ అయినా జీవితంలో ఒక్కరికే మనసిస్తుంది. మనసిచ్చిన వాడితోనే మనుగడ కావాలనుకుంటుంది. నా అదృష్టం కొద్దీ నువ్వు నావాడివయ్యావు. . ."

పొరపడుతున్నావ్, ప్రతిమా. ఆనాటి అజ్ఞాని రవికాదు నీడు. నేను ఎవరివాడినీ కాదు, కేవలం గాయత్రికి తప్పించి. . .

నువు వ్రాసినవిధంగా ఎమ్మెస్సీ వరకూ చదువుతాను, ఇంట్లో ఎలాగైనా వప్పించి. అప్పటికి నువ్వు చదువు పూర్తిచేసి ఉద్యోగం చేస్తూంటానని వ్రాశావు. అపుడు మన నడ్డేవా రెవరూ ఉండరు. నిజమే! నువ్వు మన భవిష్యత్తుకు వేసిన వెలుగుబాటలోనే నడుస్తాను. 'ఎల్లప్పుడూ నా హృదయ ద్వారాలు

గాంధీజీ సూక్తులు

ఆలోచన

సత్యజీవితపథంలో అడుగుపెట్టాలనుకుంటే మానసికంగా మన కేర్పడిన బద్ధకం పూర్తిగా విడిచిపెట్టాలి. బాగా లోతుగా ఆలోచించాలి. అలా చేస్తే మన జీవితం చాలా సరళంగా మారిపోతుంది.

* ఇది గాంధీజీ శతజయంతి సంవత్సరం *

నీ కొరకు తెరిచే ఉంటా' యని వ్రాశావు. నే నెంత అదృష్టవంతుణ్ణి, రవీ! నీ హృదయమిచ్చిన ఈ ప్రేమపూరిత ఆహ్వానానికి ఎక్కడున్నా సరే నీ పాదాల చెంత వాలుతాను. నా కింత చోటివ్వు! అంతే చాలు! అంతకన్నా స్త్రీకి కావలసినదేమిటి? జీవితంలో ఎన్ని కష్టాలకైనా ఓర్చి నీ దగ్గిర వాల్తాను—నీ ప్రియ ప్రతిమ.''

ఏమి టివంతా? కలా? నిజమా? హృదయవేగం హెచ్చింది. . . చెమటలు పడుతున్నాయి. తల తిరుగుతూంది. ఇదంతా నిజమే అయితే ఎంత మూర్ఖుడను? ఎంతగా ఆరాడు తను ప్రతిమలో. ప్రతిమలో లేనివి ఆశలు లేవేమి. అదీ ఈనాడు ఇది పరిపితేనే తప్ప తా నిలాంటి వ్రాతలు వ్రాశాడని, ఇష్టంవచ్చినట్టు కూశాడని తెలియరాలేదు. ఇపు డెలా? ఆ నాటి తన తప్పుడు కూతలను, బాధ్యతారహితమైన తెలివిలేని వ్రాతలనూ తమ్ముకొని ప్రతిమ వచ్చేస్తే? బుర్ర వేడెక్కిపోతూంది. ఎదురుగా ఆర్టు స్టాండ్‌మీద గాయత్రి తన స్థితికి జాలిగా నవ్వుతూంది. 'ఎంత మూర్ఖుణ్ణో చూశావా, గాయత్రీ! నన్ను క్షమించు.' పిచ్చిగా జుట్టు పీక్కున్నాడు. ఎంతపని జరిగిపోయింది. ఇపు డెలా? తన మూర్ఖత్వానికి తనమీద కోపం వచ్చింది. ఆ కోపంలో ఆ ఉత్తరాలు కసిదీరా చింపి అగ్నిపుల్ల గీశాడు.

'అయినా తన పిచ్చి! తన నీడ చూసి తనే భయపడుతున్నాడు. ఈపాటికి ప్రతిమకు పెళ్లి అయిపోయి, కనీసం ముగ్గురు పిల్లలైనా ఉంటారు. ఏనాడో ఎదుటి పొంగులో కూసిన ఆధారంలేని ప్రేమ కబుర్లను పట్టుకుని ఇంతవరకూ పెళ్ళాడకుండా కూర్చునే దద్దమ్మ కాదు ఏ ఆడదీను. అలా కూర్చుంటే ఇంట్లో ఊరుకుంటారా? పైగా, ప్రతిమావాళ్ల నాన్న అంటే చుడతానుడు. . .' చివరి వాక్యం అతనికి మనశ్శాంతి నిచ్చింది. తృప్తిగా లేచాడు స్నానానికి.

* * *

ఆరు నెలల కాలం కాలంతో కలిసి కొట్టుకు పోయింది, తన ఉనికినికూడా మిగిల్చకుండా! కోర్టు నుండి చిరాగ్గా ఇంటికి వచ్చాడు రవి. ఆ దిగం కష్టపడి వాదించిన కేసు, తను గెలుస్తుందని అనుకున్నాడు ఓడిపోయింది. . .

మిద్దెగా కుర్చీలో కూలబడ్డాడు. తను లాయరుగా జీవితం ప్రారంభించిన తరవాత ఓడిన మొదటి కేసు. . . అందుకే బాధగా, చిరాగ్గా ఉంది.

కాళ్ళ దగ్గిర కూర్చుని బూట్లు విప్పుతూ వెంకన్న అన్నాడు: ''బాబూ! తమకు తండ్రిలాంటోణ్ణి కదా! నాకు మాటమాత్రమైనా చెప్పలేదేమి?''

''ఏమిటి?'' అంత చికాకులోనూ ఆశ్చర్యంగా అన్నాడు.

''ఆ అమ్మగారి కోసమే తమరిన్నాళ్ళూ పెళ్లి చేసుకోకుండా ఉండిపోవారని. . .''

చికాకు ఎగిరిపోగా ఉత్సాహంగా అన్నాడు రవి: ''ఏ అమ్మగారి కోసం. . .?''

''అదేటి, బాబూ! ఇంకా అలాగంటారు. ప్రతిమమ్మ గారికోసం. . .''

షాక్ కొట్టినట్టు అదిరిపడ్డాడు రవి.

''ఎవరు చెప్పారు నీకు?'' ఆత్రత పొంగి పొర్లుతూంది. . .

''ఆరే?''

''ఎవరోయ్? చంపకు చెప్పు. చెవిన పడ్డాయ్. . .''

''ప్రతిమమ్మగారే, బాబూ!''

''అ! ప్రతిమా? వచ్చిందా?'' నుండె గొంతులో బద్దలయిపోయింది.

''బాగు, బాబూ! స్నానం చేత్తుంటారు! వస్తారుండండి!'' సంతోషంగా వెళ్లిపోయాడు వెంకన్న.

చుట్టూ చూశాడు. ఎక్కడ ఎక్కడ నీటుగా సర్ది ఉన్నాయి. బాబు! చికాకులో తనివేమీ చూడలేదు.

'భగవాన్! ప్రతిమ వచ్చిందా? ఎలా? ఏం చెయ్యడం? ఏదైతే తను జరుగుతుందేమో నని భయపడ్డాడో, ఏదైతే జరుగకూడదనుకున్నాడో అదే జరిగింది! ఇప్పుడేమిటి కర్తవ్యం? తల పగిలిపోతూంది.' గాజుల శబ్దం విని ఉలిక్కిపడి లేచాడు. ఎవరూ లేరు. వెంకన్న కాఫీగ్లాసులు తెచ్చాడు. నుండె నెవరో పిండుతున్నారు. ఏదో మబ్బులో అగాధంలో పడి పోతున్న భావన. భగవాన్! రక్షించు. . .

ఎవరో అన్నట్టు గుమ్మం దగ్గిర నిలుచుంది. మసగు కనులను నులుముకుని చూశాడు. అప్పుడే తలంచు పొయిన్న కేశాలు తడితడిగా ఉన్నాయి. అక్కడక్కడ నీటి బిందువులు ముత్యాల్లా మెరిసిపోతూ కిందికి రాలుతున్నాయి. ముఖంమీది ముంగురులు చిరుగాలికి చిటపిగా అల్లాడుతున్నాయి. నున్నగా, తాజాగా, పెదవులా ఉంది. అతి సుందరమైన కనులు...వాటిలోంచి వేలు ఉమ్మల ప్రేమ తొంగి చూస్తూంది. . .

'అవాటి ప్రతిమేనా?. . . ఎంత మారాడు. . .'

ఏం చెయ్యాలో తట్టని రవి, ''ప్రతిమా!''. . . అన్నాడు.

సపత్ లోషన్

తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.

SAPAT & CO., BOMBAY 2.

ఏజంటు: గ్రేట్ ప్రమోషన్ కార్పొరేషన్, జింగోహోంపేట, విజయవాడ-2.

సద్వైద్యశాల (ప్రైవేట్) లిమిటెడ్, సంజన్‌గూడు

ఆయుర్వేద విద్వాన్ వి. వి. పండిత్ గారి నమ్మకమైన మందులు

ఇపుడు మీకు మిక్కిలి గుణము పెంపొందించబడినవి.

మీ పండ్లకు చాల ఉత్తమమైనది, నిరపాయకరమైనది.

సంజన్‌గూడు పండ్లపొడి

ఆసలునే కొనండి I.D.L.61 ఔషధయుక్తమైనది. నకళ్లను వాడవద్దు

బిడ్డలకు కాస్మస్ కస్తూరి మాత్రలు | కర్జన్ గోరోజన మాత్రలు | బాలక్స్ విరేచన మాత్రలు

సోల్ ఏజంట్లు: యునైటెడ్ కెమిస్ట్. 54. బందరు వీధి. మద్రాసు.

మాడిపోలు: విజయవాడ, హైదరాబాద్, పుంతలిక్ అండ్ కం., సుబాస్‌రోడ్డు, సికింద్రాబాద్

తనను తాను నిగ్రహించుకోలేని ప్రతిమ పరుగున వచ్చి రవి గుండెపై వాలిపోయింది. ఆనందం కట్టలు తెంచుకుంటూ నవ్వుతూ రోదించసాగింది.

అదంతా కల అనుకుంటున్న రవి నిజమనుకోక తప్పలేదు.

"రవి! ఎన్నాళ్ళకి నా తపస్సు, నిరీక్షణా ఫలించాయి. రవి! నే వెంత అదృష్టవంతురాల్ని!. . ."

నిశ్చేంద్రియాలా స్తంభించిపోయిన రవి, తేరుకుని అన్నాడు:

"ఊరుకో, ప్రతిమా! వొకరు చూస్తారు."

"అలా ఉన్నావేం?. . ." తనను చూడగానే కౌగిట్లో చేర్చుకుని ఏవేవో వెబుతాడనుకున్న రవి అలా ఉంటే వెలవెలబోతూ అంది.

"అబ్బే! కొద్దిగా తలనొప్పిగా ఉంటే. . ."

"తలనొప్పా!" అంటూ నొసటిపై చేయి వేసి,

"అమ్మో! ఒళ్ళు వేలిపోతూంది. . ."

ఎప్పటినించి? అయ్యో? ఇంతసేపూ గమనించ లేదు.

వెంటనే! త్వరగా డాక్టర్ని పిలుచుకురా!

మీరు కాసేపు పడుకోండి!" అని పాడావిడిగా రవిని పడుకోబెట్టి ఏమిటచెంగులో ముఖంపై చిరుచెమట అద్దసాగింది.

రవికి ఆమె స్పర్శలో తేళ్ళూ జెర్రులూ పాకి నట్టుంది. పైకి ఏదీ చెప్పలేని స్థితి. ఏదో జాగ్రదవస్థలో జారిపోయాడు.

"ఏం భయంలేదమ్మా వారికి! ఇట్ ఈజ్ ఓన్లీ వైరల్ ఫీవర్!" ప్రతిమకు ఒళ్ళు పులకరించింది డాక్టరలా అనగానే!

"ఈ కేప్సూల్స్ తెప్పించి ఆరు గంటలకు ఒకటి చొప్పున వేయండి. "నేను రేపు వచ్చి చూస్తాను!"

"థాంక్యూ డాక్టర్!"

"రవి!" ఇల్లెగిరిపోయేట్టు కేకలు వేసుకుంటూ లోపలికి వస్తున్న గాయత్రి ప్రతిమను చూసి ఆగి పోయింది, 'బ్రహ్మచారి కొంపలోకి ఇంతటి సుంద రాంగన ఎలా వచ్చింది చెప్మా?' అనుకుంటూ.

"నమస్తే!" అంది ప్రతిమ రెండు చేతులూ జోడించి.

"అబ్బ! ఎంత అందంగా ఉన్నారండి" అంది తిరిగి నమస్కారం చెయ్యడం మరిచిపోయిన గాయత్రి.

చల్లని వెన్నెలలా నవ్వింది ప్రతిమ. "నా అందం తరవాత తనివితీరా చూడొచ్చు! ముందు లోపలికి రండి. బయటే ఉండిపోయారు."

"సరిసరి! మా బ్రహ్మచారి శతమర్కటి మెక్కడ?"

"మీ ఉద్దేశ్యం రవిగారేనా. . .?"

"ఆఁ . . . వారేనమ్మా. ఈమధ్య అసలు ఏత్తా లేదు. కోర్టుకేసుల్లో బిజీ యేమోనుకున్నా!"

"వారికి వారం రోజులుండి జ్వరం. ఇప్పుడిప్పుడే వాళ్ళలోకి వస్తూంది."

"ఈఁఖర్!" హడావిడిగా లోపలికి పరిగెట్టింది.

"ఎవ్వరా, గాయత్రీ!" పాలిపోయిన ముఖంలో అన్నాడు రవి.

ఆ స్థితిలో రవిని చూస్తే మనసు తరుక్కు పోయింది గాయత్రికి.

"నిజంగా నీ కిలా ఉందని తెలియదు, రవీ! లేకపోతే రెక్కలు కట్టుకుని వాలేదాన్ని! పోనీ, వెంకన్నతో కబురన్నా పంపకపోయావా? ఛీ! కష్టంలో ఆత్మీయుణ్ణి ఆదుకోలేకపోయిన నే నెందుకు? నన్ను క్షమించు, రవీ!"

"నీ చీ! ఏడుస్తున్నావా, గాయత్రీ! ఎప్పుడు నవ్వే ను వ్వేడవడమా. నా కేం నవ్వలేదు. నువ్వు నవ్వితేనే నా కిష్టం! అయినా నీ హృదయం నాపై ప్రేమాపుష్పాన్ని కురిపిస్తూంది. నా కదే చాలు!" లాలనగా అన్నాడు రవి.

"సరేగాని, ఇంతకీ ఈ అప్సరస ఎవరు?" అంది లోపలికి వస్తున్న ప్రతిమను చూపిస్తూ.

"ప్రతిమ. నా క్లాస్‌మేట్!" నా జీవితభాగస్వామి అని చెప్పతాడని ఆ ంచిన ప్రతిమ ముఖం ఒక్క క్షణం ముకుళించుకుపోయింది. మరుక్షణం దానిని కప్పిపుచ్చుకుంటూ నవ్వి, "కాఫీ తీసుకోండి" అంది.

"అబ్బ! అమృతం తాగుతున్నానండి! ఈ కోతి ఏమాత్రానా ఇబ్బందంటే కాఫీ ఇచ్చాడేమో అడగండి!"

"ఏమయ్యా, మహానుభావా! నువ్వింత దగాకోరువనీ, అబద్ధాలకోరువనీ నాకు తెలియదే?"

"ఏమైంది?" జారిపోతున్న గుండెను చిక్కబట్టు కుంటూ అన్నాడు.

"నేను అతిలోకసుందరిని, ఇంకా ఏవో...అంటూ కూతలు కూశావా? కూశావా, లేదా?"

"కూశాను."

"ఏ కేమయినా బుద్ధుందీ? ఇంతటి అందమయిన పిలతాతిల్నాన్ని, అప్సరసని చూశాకకూడా నీకు వోరేలా వచ్చింది ఈ దీపాన్ని పొగడ్డానికి?"

"ఓహ్!అదా!" మనసు కుదుటబరచుకుని అన్నాడు.

"నిజానికి నాకూ తెలియదు చూసేవరకూ ప్రతిమ ఇంత అందంగా ఉంటుందని."

ముఖం మరింత పాలిపోగా దీనంగా ప్రతిమవైపు చూశాడు. ఆమె కనులు ఆప్యాయతను వర్షిస్తున్నాయి.

* * *

"ప్రతిమా!"

కాఫీ కప్పు బల్లమీదుంచి వెళ్ళబోయిన ప్రతిమ ఆగి వెనుదిరిగింది.

"ఏం కావాలి?" ఆమె మాటల్లో, చేతల్లో పొంగి పొరలుతున్న ఆప్యాయతకి కరిగిపోతున్నాడు రవి.

"అలా కూర్చో. నన్ను గురించి ఏమనుకుం టున్నావు, ప్రతిమా?"

"అదేం మాట?" ఆశ్చర్యంగా అంది.

"నువ్వొచ్చి ఇన్ని దినాలయినా నీతో సరిగా మాట్లాడలేకపోయాను."

"దానికేం ఉంది! పరిస్థితి లలా వచ్చాయి! ఇక జీవితాంతం మాట్లాడుకోవచ్చు." ఆమె కళ్ళు చెమ్మగా నవ్వాయి.

ఆఫీసు సుఖాదరగోపాళ్ళదారికి ధారావున్నబిట్టాలు

ఎ.వి. మోహనగుప్త

చిత్రం—ఏ. వి. మోహనగుప్త (విజయవాడ-3)

రవి హృదయం కలుక్కుమంది. "ప్రతిమా! ఎలా చెప్పేది నీకు. . . నీ కెలా చెప్పేది? నాకు అస్వస్థతగా ఉన్నప్పుడు రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని నాకు చేసిన సేవకు ఎలా కృతజ్ఞత తెలుపుకోను, ప్రతిమా!" కంఠం గద్గదంకాగా, కనుల్లో నీరు సుడులు తిరుగుతుండగా అనుకోకుండా రెండు చేతులూ జోడించాడు. హృదయంలో ఏదో పరితప్తభావం అతని నలా చేయించింది. పశ్చాత్తాపం హృదయాన్ని కాల్చేస్తుంటే బాధగా వచ్చాయా మాటలు.

ఒక్క క్షణం స్థాణువయింది ప్రతిమ.

మరుక్షణం రవి పాదాలపై వాలుతూ బావురుమంది.

"ఏమైంది, రవీ? నీకేమయింది? నా స్వామికి నేను సేవచేయడం తప్పా? ఎందు కిలా మారిపోయావు? నాకు కృతజ్ఞత చూపిస్తావా? అంత పరాయిదాన్నయి పోయానా? రవీ! వద్దు. ఆ ఊహే భరించలేను. అంతకన్నా ప్రాణపరిత్యాగం నాకు హాయిగా ఉంటుంది. ఇంతకాలం నీ కోసం తపస్సు చేసింది ఇందుకేనా? రవీ! నన్నికెప్పుడూ ఇటువంటి మాటలతో బాధించకు. నేను భరించలేను . . ."

తను చెప్పాలనుకున్న నిజం ప్రతిమకు తెలిసిపోయిందేమోననిపించి ఓ క్షణం అతని గుండె చలనరహితమై పోయింది. పైకి తెలుపలేని బాధతో అతని పెదవు లేదో గొణిగాయి. అప్రయత్నంగా అతని చెయ్యి తన ఒడిలో దుఃఖిస్తున్న ప్రతిమ తల నిమురుతూ ఉండిపోయింది.

ఆ చేయి జీవితాంతం తనకు తోడుగా, నీడగా, తన జీవనాధారంగా ఉండాలని కోరుకొంటూ ఆ చల్లని చేతివ్రేళ్ళకు సమస్తము మరిచి అలా ఉండిపోయింది ప్రతిమ.

ప్రతిమ భరించలేని ఈ భయంకరసత్యాన్ని తను నోటితో చెప్పలేడు. తన మనసు అంతటి కఠిన కార్యాన్ని చేయలేదు. 'భగవాన్! నా కెందు కింతటి బేలహృదయా న్నిచ్చావు?నన్ను కఠినుణ్ణి చేయి, ప్రభూ! కర్కశత్వాన్ని నాలో కాస్త నింపు!

ఈ జన్మలో నేను ప్రతిమ కీ సంగతి చెప్పలేనేమో! నే ననుకున్నదేమిటి, చేస్తున్న దేమిటి? న్యాయవాదిని... నేనే అన్యాయం చేస్తుంటే. . . న్యాయశాస్త్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన న్యాయసంరక్షకుడిని . . . నేను చేసిన తప్పుకి న్యాయశాస్త్రంలో ఏ శిక్ష ఉంది?

భగవంతుడు తెలివిలేనివాడు కాదు. మనసనే న్యాయస్థానాన్ని ప్రతి మనిషిలో ఉంచాడు. అదే తనను అనుక్షణం కాల్చేస్తుంది. అంతరాత్మనే న్యాయవాది అనుక్షణం ప్రశ్నిస్తున్నాడు. . . నా పొరపాటుని వేలెత్తి చూపుతున్నాడు. . .'

చాలా సమయం గడిచిపోయింది. త్రిశంకుస్వర్గంలా ఉంది రవి మనస్థితి. తెగించి ఏ నిశ్చయానికీ రాలేక పోతున్నాడు.

అన్యమనస్కంగా ఉన్న రవి ఉలిక్కిపడి మామూలు స్థితికి వచ్చాడు. మరింత ఉలిక్కిపడ్డాడు.

ప్రతిమ అతని ఒడిలో తల పెట్టుకుని నిశ్చింతగా, నిర్మలంగా నిద్ర పోతూంది. తన కిక ఏ భయమూ, బాధా లేదన్న భావన ఆ అమాయికపు ముఖంలో వెలుగుతూంది. ఏదో ఆప్యాయత పొంగి పొరలింది రవిలో.

అతి సుందరమైన ముఖంపై ముంగురులు నీరు గాలికి అల్లల్లాడుతూంటే, ముఖంలో చెరగని చిరునవ్వు ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తూంటే చూస్తూ ముగ్ధుడై పోయాడు రవి.

ఆ ముగ్ధతలో స్వార్థం లేదు. మోహం లేదు. వాంఛ అసలే లేదు. భగవంతుని పరమ విశిష్ట సృష్టిని చూసి భక్తుడు పొందుతున్న పారవశ్యం. . . దానివెనక ఏదో ప్రశాంతత. . . అన్నివిధాలా మనఃపరితాపాలకి ఓ చల్లని ఓదార్పు. ఏమీ ఎరుగని ఈ పసిడి మొగ్గనా తను మోసగిస్తున్నది. . .

'భగవాన్! తెలియక చేసిన తప్పుకి ఎంతటి శిక్ష విధిస్తున్నావు!' అతని కనులవెంబడి కన్నీరు కురిసింది.

చెక్కిలిపై టప్‌టప్‌మని పడుతున్న కన్నీటికి ఉలిక్కిపడి లేచిన ప్రతిమ అదిరిపడింది.

"ఏమైంది. రవీ? ఏమిటా కన్నీరు? నిన్నేనురానా మాటలతో బాధించానా? ఏమైంది? దయచేసి చెప్పు, రవీ?"

"ఏం లేదు, ప్రతిమా! నిన్నెన్ని కష్టాలకు లోను చేశానో, చేస్తున్నానో తలచుకొంటున్నాను. . ."

"పిచ్చిరవీ! నే పడ్డ కష్టాలన్నీ నీ నీడలో అడుగిడిన మరుక్షణంలో మరిచిపోయాను. ఇప్పుడు నా హృదయంలో సుఖసంతోషాలతో నిండిన తృప్తి తప్ప మరింకే బాధా లేదు. పిచ్చిగా ఆలోచించక నిద్రపో. చాలా రాత్రి అయింది!"

తల నిమురుతూ ఉంటే కనులు మూసుకోక తప్పిందిగాదు రవికి.

లోపల అగ్నిపర్వతాలు బద్దలవుతూంటే అశాంతిగా కనులు మూసుకున్నాడు. ప్రతిమ అతని తలను తన చల్లని హస్తంతో నిమురుతూంటే ఏవో లోకాల్లోకి జారిపోయాడు.

* * *

మానసికంగా దిగజారిపోతూన్న రవికి ప్రతిమను తప్పించుకుని తిరగడం గగనమై పోతూంది. తనలో తప్పున్న తరవాత ఎన్నైనా భరించక తప్పదు. కాని ఎన్నా ళ్లిలా? అదీగాక ప్రతి దినం ప్రతిమ తన జీవితంలోని గతాన్ని గురించి చెపుతూంటే, ఆమె తనని గురించి పడిన కష్టాలు వింటూంటే, ఆమె చేసిన త్యాగాలముందు తానెంత తుచ్ఛుడుగా నిలబడ్డాడో స్పష్టమౌతోంది! ఆమె పవిత్ర ప్రేమముందు తన నమ్మకద్రోహానికి అసహ్యంగా ఉంది. ఇంకొకరితో చెప్పుకోలేని బాధ! ఆ రోజు డైరీలో వెళ్లబోసుకున్నాడు.

'భగవాన్! ఎంతటి భయంకర క్షణ్ణ పరిస్థితిలో పడేశావు నన్ను! తెలియని వయసులో నేను చేసిన తప్పుకి ఎంతటి శిక్ష విధిస్తున్నావు! నా జీవితాన్ని నాశనం చేస్తున్నావు! అవును. . . నేను తప్పే చేశాను. యౌవనపు ఉరవడిలో, వయసు తెచ్చిన ఉద్రేకపు పొంగులో, బరువూ బాధ్యతా, మంచీచెడూ విచక్షణ జ్ఞానంలేని యౌవనాంధకారంలో పిచ్చిగా ప్రేమించాను. ప్రతిమ జీవితంతో సరదాగా ఆడుకున్నాను. ఆమె పసిహృదయంలో లేనిపోని ఆశలు రేపాను. గుడ్డిగా ఉత్తరాలు వ్రాశాను. ప్రేమ గుడ్డిదని మరోసారి నిరూపించాను. కాని కాలం గడిచాక ఆ క్రమానికి అర్థమేమిటో తెలిసివచ్చింది. కేవలం వయసు, కనులకు కమ్మిన పొర అని తెలిసింది. కాలం నాలో తెచ్చిన నిన్నో మార్పులలో నాలో ఓ వ్యక్తిత్వం ఏర్పడింది. యుక్తాయుక్తవిచక్షణజ్ఞానం, మంచీచెడ్డలకుజ్ఞేదాలుతెలిశాయి. అవే నేను మనిషిగా నిలబడ్డానికి దోహదం చేశాయి. ఎదటివ్యక్తి బాధలు నావిగా భావించుకుని బాధపడడానికి అలవాటు పడ్డాను. అందుకే పేరుపొందిన లాయరుగా క్లైంట్సుకి ఆప్తుడిగా అయ్యాను. నాలో నీతి నిజాయితీ చూసి జడ్జీగారు మెచ్చుకునేవారు. గాయత్రి అప్పుడే నా జీవితంలో అడుగు పెట్టింది. తన కొంటెతనంతోను, చిలిపి అల్లరితోను నన్ను ఆకట్టుకుంది. నన్ను ప్రేమించింది. నే నామెను ప్రేమిస్తున్నాను. అతి గాఢంగా. . . కాని. . . కాని. . .

ఏనాడో చేసిన పాపానికి ఫలితం ఈ నా డిలా ప్రతిమరూపంలో. . . భగవాన్! ఏం చెయ్యను? తెలిసి తెలిసి ప్రతిమ మనసెలా నొప్పించను? ఏ నాడో గుడ్డిగా వ్రాసిన వ్రాతలను అతి భద్రంగా, పరమ పవిత్రంగా హృదయంలో దాచుకుని, నా కోసం సమస్తాన్ని విడిచివచ్చిన ప్రతిమ నేం చెయ్యడం? ఆమెను నొప్పించి, ఆమె జీవితాన్ని నాశనం చేసి, గాయత్రిని పొంది నే నెలా సంతోషించగలను? ఆ శాపం జీవితాంతం నన్ను వెంటాడి, వేటాడి కాల్చి వేయదూ?! అయ్యో, భగవాన్? నాకు విముక్తి మార్గాన్ని చూపించు! ఈ బాధను నే మోయలేను. నా గుండెల్లో ఈ మంటలు భరించలేను. నా కింత మెత్తని హృదయాన్నిచ్చి ఎందు కింతగా శిక్షిస్తున్నావు. . .

స్త్రీప్రేమ ఎంత పవిత్రమైంది? ఎంత గంభీరమైంది! తన ప్రేమ శాశ్వతత్వం కొరకు స్త్రీ దేన్నైనా త్యాగం చేసి, ఆత్మవిశ్వాసంతో ఎంతటి ఒడుదుడుకులనైనా ఎదుర్కొని పోరాడుతుందన్న సత్యం ఇంతవరకూ నాకు తెలియలేదు. అయినా ఈ నీచుడి మీద, అల్పుడిమీద ఎంతటి దృఢమైన నమ్మకం, ప్రతిమా, నీకు!. . .'

డైరీ మూసి అశాంతిగా కనులు మూసుకున్నాడు రవి.

* * *

"రవి!"

"ఊఁ."

"నిన్నో మా టడగనా?"

"ఏమిటి?"

"దయచేసి జవాబు చెబుతావు కదూ? నిజం చెప్పాలి."

కలవరపడ్డాడు రవి. "అడుగు." నీరసంగా అన్నాడు.

సంగీతం

చనిపోతూ సంగీతం వినగలిగితే నా కదే పదివేలు! నే నంత కన్న కోరుకోవలిసిన ఆనంద మేమి లేదు.

—కీట్స్

పత్రికలు

నూరు తుపాకులకన్న నాకు మూడు పత్రికలంటే భయం!

—నెపోలియన్

"నువ్వు రెండు రోజులనుండి రాత్రిళ్ళు ఇంటికి రాకపోవడానికి కారణం?"

"నేనా? అబ్బే! అర్జెంటు ఖానీకే సాకటుంటే కోలాయర్‌తో చర్చిస్తున్నా!" అతని గొంతు తడి ఆరిపోయింది.

"అదినరేగాని. . . అన్నట్టు నీ పర్సు పోయింది కదూ!"

"మరే! మరే! నీ కెలా తెలుసు?" గాబరా అతని మాటల్లో కనిపిస్తూంది.

"క్లబ్బుకుర్రాడు గోపాల్ తెచ్చి ఇచ్చి వెళ్లాడిది!" అతి నిర్లిప్తంగా, మొహంలో ఏ భావమూ కనపరచకుండా పర్సు తెచ్చి ఇచ్చింది.

"గోపాలొచ్చాడా? ఏం చెప్పాడు? నా గురించేమయినా. . ."

"ఆఁ చెప్పాల్సిందంతా చెప్పాడు. నీ ముందు నే నింకా జీవించే ఉన్నానన్నది ఎంత సత్యమో నువ్వు రాత్రి తప్పతాగి క్లబ్బులో ఉన్నమాట అంత నిజం."

రవి ముఖం పాలిపోయింది.

"ప్రతిమా. . ."

"నా కేం చెప్పకు, రవీ! ఇంత నీచాని కెందుకు దిగజారిపోయావు నువ్వు?"

ఆమె కన్నుల్లో నీరు సుడులు తిరుగుతూంది.

"నన్ను క్షమించు, ప్రతిమా!"

"ఎప్పుడు వెళ్లనివాడివీ. . . అదీ నేనుండగా ఎలా వెళ్లగలిగేవు, రవీ?"

"నన్ను క్షమించు ప్రతిమా! నా మీద నాకే నమ్మకం లేదు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని..." అసలు విషయాన్ని కప్పిపుచ్చుతూ వసిగాడు.

"అందుకని ఇంట్లోంచి వెళిపోతున్నానన్నమాట! అబద్ధం ఆడినా అతకాలి, రవీ! నా సర్వస్వం నీదేకదా? నీ కోసమే నే జీవిస్తున్నానని నీకు తెలుసును కదా! నీ వన్నవును నువ్వు కోరుకోడంలో తప్పు లేదే? నువ్వేదో దాస్తున్నావు, రవీ! నాకు చెప్పవూ?! నీ సుఖదుఃఖాలని పంచుకోడానికే నేను పుట్టాను, రవీ! నన్నెందుకు దూరంగా ఉంచుతున్నావు? ఏమిటి నే చేసిన నేరం? చెప్పు, రవీ!"

"నన్నర్థం చేసుకో, ప్రతిమా! ప్లీజ్. . . ఇంకెప్పుడు నీతో అబద్ధం చెప్పను. ఇకనుండి అంతా నిజం చెప్పడానికే ప్రయత్నిస్తాను. . ." తన వక్షంపై వాలి దుఃఖిస్తున్న ప్రతిమ తల ఓదార్పుగా నిమురుతూ అన్నాడు రవి.

* * *

"రావోయ్ రా! చాలా కాలానికి వచ్చావు! కూర్చో. సమయానికి వచ్చావు! ఇపుడే నీ గురించి మాట్లాడుకొంటున్నాం! నీ ఇష్టం, సెలక్షనూ కమక్కోకుండా పెళ్లికార్డులు అచ్చు వేయించినందుకు అమ్మాయి నా మీద పైరయిపోతూంది."

"పెళ్లా? ఎవరికీ?" ఆశ్చర్యపోతూ అన్నాడు రవి.

"ఇంకెవరికోయ్? అమ్మాయికే? అయినా ఏమను కోకు నీకు తెలియకుండా ఏర్పాట్లన్ని చేస్తున్నందుకు. అమ్మాయి ఎలా చేసినా, ఏం జేసినా నువ్విష్టపడతావని తెలుసు! అందుకే అమ్మాయి చెప్పినప్పుడు సరే అన్నాను."

రవి మనసులో కోటిమల్లెలు ఒకసారి విరిసినట్టయింది. . . ఏమిటీ... గాయత్రి తన దవబోతూందా? అబ్బా! ఈ సంతోషం భరించలేను. . . అదే క్షణంలో ఏదో బాధ తటిల్లతలా మెరిసి మాయమయింది. గాయత్రి కోసం అతని కనులు వెదుకుతున్నాయి.

ఎవరు?

మసూనా

పంటలోన తీపిదనం
పోసియుంచి రెవ్వరు?

పువ్వులోన సువాసనలు
జల్లినవా రెవ్వరు?

అన్నమందు జీవశక్తి
నింపియుంచి రెవ్వరు?

మనిషిలోని బుద్ధిబలం
మేలుకొల్పి రెవ్వరు?

కమ్మనైన కంఠమ్ము
కోయిల కెవ రిచ్చిరి?

అందమైన రూపమ్ము
నెమిలి కెవరు ఇచ్చిరి?

మాటలాడు దివ్యశక్తి
మనిషి కెవరు ఇచ్చిరి?

చిరునవ్వుల సిరులన్ని
శిశువు కెవరు ఇచ్చిరి? ★

తన కిష్టమైన నీలిరంగు చీర కట్టుకుని తెల్లని రవికతో వింతగా మెరిసిపోతూంది. రవి ప్రేమగా చూస్తూండిపోయాడు. అతని కనులలోకి సూటిగా చూడలేక సిగ్గుతో ఓ క్షణం ముఖం దించుకున్న గాయత్రిని చూసి ఆనందం పొంగిపొరలింది రవిలో. . .

"ఎన్నాళ్లకయ్యా వచ్చావు! ప్రతిమ నిన్ను కదల నివ్వనట్టుందే" అంది ఏదోలా నవ్వుతూ. . . ఆమె చేతిలో ఓ కవరుంది.

"చూడవయ్యా! అమ్మాయి సెలక్షను." గాయత్రి చేతిలో కవరు తీసుకుని రవి తిప్పారు జడ్జిగారు.

చక్కని లేత నీలిరంగు కార్డు. దానిపై ఎర్రని హంసలజంట. ముఖమల్‌తో చేయబడింది. చాలా ఆకర్షణీయంగా ఉంది.

"చాలా బావుం"దంటూ తెరిచాడు.

వధూవరుల పేరు అత్రంగా చదివాడు. కనుల ముందు కనపడుతున్న సత్యాన్ని అతని హృదయం ఇముడ్చుకోలేనంటూంది.

ఎలా ఉందన్న జడ్జిగారి స్వరం వినబడ్డం మానేసింది. ఇంతలో గాయత్రి అక్కడినుండి వెళ్లిపోయింది. ఎంతసేపలా కూర్చున్నాడో తెలియదు.

"అమ్మాయిగారు తోటలోకి పిలుస్తున్నారు, బాబూ." నౌకరు కబురు విని నిర్జీవంగా లేచాడు రవి.

"బాధ పడుతున్నావా, రవిబాబూ." గద్గదంగా అంది గాయత్రి.

"ఈ సంగతి నీ కేనాటి నుండో చెప్పాలనుకున్నాను గాని ఎందుకో చెప్పలేకపోయాను. నువ్వు నన్ను ప్రేమిస్తున్నావన్న సంగతి గ్రహించలేనంత మూర్ఖురాల్ని కాదు. కాని అప్పట్లో ఎందుకో నిన్ను బాధ పెట్టాలనిపించేది కాదు. నువ్వు సంతోషంగా ఉండడమే నాకు కావలిసింది. మొదట్లో నే నంటే నీకు స్నేహభావమే అనుకున్నాను గాని తరవాత నువ్వు నన్ను కోరుతున్నావని . తెలుసుకున్నప్పుడు నే పడ్డ బాధ వర్ణనాతీతం! ఎందుకంటే నా భర్తగా నిన్నేనాడు నే ఊహించుకోలేదు, రవిబాబూ! కేవలం ఆప్యాయత, ప్రేమను పంచిన స్నేహితుడుగా, శ్రేయోభిలాషిగా భావించాను. నా మనసెపుడో బావ కంకితమై పోయింది. బావ అమెరికా చదువులకి వెళ్లాడు. వీళ్ళ సంగతి ఆ నాడే చెపితే బాగుండేది. నువ్వింతగా బాధపడే వాడివి కాదు. . . మొగ్గగా ఉన్నప్పుడే తుంచేయాల్సింది! కాని దానివల్ల మన స్నేహం విడిపోతుందేమోనని భయపడ్డాను. నీ స్నేహం వదులుకోలేక ఈ సంగతి దాచాను! నిన్నింతగా బాధిస్తాననుకోలేదు. నా శ్రేయస్సును కోరే నా ఆత్మీయునికి సంతోషాన్ని ఇవ్వకపోగా దుఃఖాన్ని కలుగజేస్తున్నాను. రవిబాబూ, నన్ను క్షమించవూ. . ."

పాదాలను కన్నీటితో ప్రక్షాళన చేస్తున్న గాయత్రిని చూసి ద్రవించిపోయింది రవి హృదయం. . .

"లే, గాయత్రీ! విధి చేసే పనులకి మనం ఎంతవరకు బాధ్యులం? నువ్వు సుఖంగా ఉండడమే నాకు కావలసింది." వెనుదిరిగి వడివడిగా నడిచిపోతున్న రవిని వెక్కిళ్లమధ్య నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయింది గాయత్రి!

నడుస్తున్న రవి ఆగాడు. పార్కులో అలవాటయిన చెట్టుకింద ఆగాయి అతని పాదాలు.

చెట్టుకు చేరబడ్డాడు.

స్త్రీ హృదయాన్ని అర్థం చేసుకోవడం జీవితాన్ని జయించడమేనేమో? ఇంతగా పాలలో నీళ్లలా తను గాయత్రితో కలిసి తిరిగినా, అర్థమైందనుకున్న ఆమె హృదయం ఈషణ్మాత్రంకూడా అర్థం చేసుకోలేక పోయాడు. పాలవెల్లువలా ప్రవహిస్తుంది. వెన్నెలలా నవ్వుతుంది. అంతలోనే కన్నీళ్ళు ఆమె కన్నుల్లో తళుక్కుమంటాయి. ఎందు కేడుస్తుందో, ఎందుకు నవ్వుతుందో తెలియదు. ఎలా తెలుసుకోవడమో అంత కన్నా తెలియదు. . . ఎంత విచిత్రంగా సృష్టించాడు భగవంతుడు స్త్రీని. . .

ప్రతిమ తనను ప్రేమించింది . . . తను గాయత్రిని ప్రేమించాడు . . . గాయత్రి వాళ్ల బావను ప్రేమించింది. . . బావుంది. . . చాలా బావుంది. . . వెర్రిగా నవ్వుకున్నాడు.

అయినా నేను ప్రతిమకు చేసిన మోసానికి నాకు మంచి శాస్తే అయింది. . .

గాయత్రి. . . ఆమె ప్రేమకు పరిధి ఉంది. దాన్ని అధిగమించి తను లోనికి పోలేదు.

ప్రతిమ. . . ఆమె పరిపూర్ణవతి . . . క్షమిస్తాన్ని

(తరువాయి 63 వ పేజీలో)

జ్ఞాన నేత్రం

(15 వ పేజీతరువాయి)

తన కోసం ధారపోయడానికి సిద్ధంగా ఉంది. ఆమె ... ఉరకలు వేస్తూ...తనను ముంచెత్తాలని ముందుకు వస్తున్న ప్రేమసాగరం. . . తనేమో తెలివితక్కువగా స్థిరిపోతున్నాడు . . . అతనిలో ఏదో నేత్రం తెరుచుకుంటూంది.

ఔను. . . తనను నమ్ముకున్న వ్యక్తిని మోసం చేయడం ఎంతటి అవివేకం? అంతటి ప్రేమ మూర్తిని బాధించడం ఎంతటి క్రూరత్వం?

తనకి ప్రతిమ అంటే ప్రేమ లేకపోయినా అసహ్యం, అయిష్టం మాత్రం లేవు. ఇకనుండి తనామెను ప్రేమించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాడు. . . చేసిన ద్రోహాన్ని కడిగివేసుకుంటాడు.

జలజల కారిన కన్నీరు అతని బాధనంతా తుడిచి పెట్టేసింది. తేలికైన హృదయంతో ఇంటివేపు వడివడిగా నడిచాడు.

ఇంటిలో అడుగు పెడుతూనే ఏదో జరగకూడనిది జరిగినట్టు శంకిస్తుండగా,వెంకన్నఆదరా బాదరాగా వచ్చి, "బాబూ! అమ్మగారు ఈ ఉత్తరం మీ కిమ్మని వెప్పి వెళ్లిపోయినారండి!" అన్నాడు.

వణుకుతున్న చేతులతో కాగితం విప్పాడు. . .

"ప్రియ, రవీ! ఇలా అర్ధంతరంగా నే వెళ్లిపోవాల్సి వస్తుందని కలలోకూడా అనుకోలేదు. నీతో కలిసి జీవించాలన్న ఆశతో ఎన్నో కష్టాలను సంతోషంగా భరించి చివరికి ఒడ్డు చేరాననుకున్నాను. కాని ఆ సంతోషం,తృప్తి ఎన్నాళ్లో ఉండనివ్వలేదు భగవంతుడు. అనుకోని పరిస్థితుల్లో నీ డైరీ చదవడం తటస్థించింది. అందులో నువ్వు వ్రాసుకున్న ఆఖరి పేజీ చదివేక నా గుండెల్లో లైళ్లు పరిగెత్తాయి. ఎంత బాధని గుండెల్లో దాచుకున్నావు? నా పిచ్చి రవీ! ఒక్క మాట మాత్రంగా నాకా సంగతి తెలిసిఉంటే ఎంత బావుండేది? నీకీ బాధలు తప్పి ఉండేవి! మహ్వాక్కడివి నీలో నీవు కుళ్లి క్రుశించిపోడానికి కారణం తెలిసింది. అయినా మించిపోలేదు. విత్తనం నాటిన తరవాత అది మొలకెత్తి, పుష్పించి, ఫలించాలని, ఆ ఫలితాన్ని తా ననుభవించాలనీ ప్రతి వ్యక్తీ అనుకుంటాడు. కాని అది ఫలించకపోతే, దాన్ని ఫలింపజేసే శక్తి తనలో లేదన్న విషయం తెలుసుకున్న తరవాత తన ప్రాప్తమంతే అనుకుంటాడు. నీ సుఖంకన్నా నాకు కావలిసిందింకేం లేదు! అందుకే నీకు దూరంగా వెళ్లిపోతున్నాను. గాయత్రితో నువ్వు సుఖించడమే నాకు కావలసింది. నీవు లేని వెలితి, నీ తలపు అనుక్షణం నన్ను దహించివేస్తున్నా, నా నిష్క్రమణద్వారా నీకు సుఖాన్నివ్వగలుగుతున్నానన్న సంతృప్తి నా మనసుకి చల్లని మంచిగంధం. ఇంతకన్నా ఏం వ్రాయగలను? ఏం మిగిలింది నా దగ్గిర? జన్మజన్మలకు నువ్వే నా దైవానివి కావాలని భగవంతుని ప్రార్థిస్తూ నీ ప్రతిమ."

'ఎంతటి ఉన్నత హృదయం, ప్రతిమా, నీది. . . ఎంత ఘోరమైన ద్రోహాన్ని నీకు నేను చేసినా నన్ను పల్లెత్తుమాట అనక పైగా, నా సుఖానికి సమస్తాన్నీ త్యాగం చేసిన ప్రేమమూర్తివి నువ్వు, ప్రతిమా! తెలియక మొదట పొరపాటు చేశాను. ఇప్పుడు తెలిసి తెలిసి పొరపాటు చేయను. చేయలేను. చేసి నీలాంటి అమూల్య రత్నాన్ని వదులుకోను.'

"వెంకన్నా! అమ్మగారు రెటు వెళ్లారు? ఎంత సేపయింది?"

"అయిదు నిమిషాలవుతది, బాబూ! స్టేషను కెళ్లిరు!"

దుమ్ము లేపుకుంటూ అతి వేగంగా వెళుతున్న కారును ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయాడు వెంకన్న! ★

రాగరంజనము

చిత్రం—పలమర్తి యానాదిశెట్టి (ఆంధ్రపేట)



చిత్రం—ఎస్. వి. అంజనీబాబు (హైదరాబాదు)